# పాత పంటలను కాపాడుకుందాం..



జాడీమల్కాపూర్‌లో పాతపంటల ఎడ్ల బండ్ల ఊరేగింపు చేపడుతున్న మహిళా సంఘాల సభ్యులు

జహీరాబాద్, జనవరి 27 : కనుమరుగవుతున్న పాతపంటలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ డీడీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దివ్య వెలుగురి అన్నారు. సోమవారం మొగుడంపల్లి మండలంలోని జాడీమల్కాపూర్‌లో డీడీఎస్ ఆధ్వర్యంలో 25వ పాతపంటల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత పంటలైన తైదలు, కొర్రలు, సామలు, సజ్జ, జొన్న, పెసర, మినుము తదితర పంటల్లో అనేక పోషక పదార్థాలు అధికంగా ఉంటాయన్నారు. డీడీఎస్ మహిళా సంఘాల సభ్యులు ఊరురా ఎడ్లబండ్లతో ఊరేగింపు చేపడుతూ రైతులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు ఎడ్ల బండ్లకు ప్రత్యేక పూజలు చేసి బోనాలతో ఊరేగింపు చేపట్టారు. ఆనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా డీడీఎస్ మహిళాసంఘాల సభ్యులు, మహిళాలు ఆట పాటాలతో పాత పంటల విత్తనాల ఎడ్లబండ్లతో ఊరేగింపు చేపడుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దిగ్గి డీడీఎస్-కేవీకే శాస్త్రవేత్త హిమబిందు, డీడీఎస్ జాతర కోఆర్డినేటర్లు వినయ్‌కుమార్, మంజుల, మహిళా సంఘాల నాయకురాళ్లు నర్సమ్మ, పూలమ్మ, అనురాధ, విజయలక్ష్మి, నేతలు బాలయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



కంది మండల లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కంది, జనవరి 27 : సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కంది, కొండాపూర్, సంగారెడ్డి మండలాలకు చెందిన 85 మంది లబ్ధిదారులకు రూ. 28,49,500 చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కంది మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ గౌడ్, నాయకులు పుల్లారెడ్డి, నందకిశోర్, జంగయ్య పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



పద్మశాలీ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతాప్రభాకర్

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 27 : పద్మశాలీ సంఘం పట్టణ, జిల్లా కమిటీలకు సంబంధించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమవారం ఆసంఘం భవనంలో ఆవిష్కరించారు. ఐక్యమత్యంగా ఉంటూ అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయడానికి తన మద్దతు ఉంటుందన్నారు. పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, యువజన అధ్యక్షుడు గంది మల్లె రాజు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు సీత వైద్యం కిశోర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లేశం, అసోసియేట్ అ ధ్యక్షుడు గడ్డం జనార్దన్, నాయకులు నర్సిం హులు, సత్యం, సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు భరోసా



లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, జనవరి 27 : నిరుపేదలకు సీఎంసహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణంలోని రంజోల్‌కు చెందిన పద్మమ్మకు మంజూరైన రూ. 20వేల చెక్కును అందజేశారు. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ, నేతలు ఉన్నారు.

### గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రెడీ టూ రీడ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెంట నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి




కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 27 : ఉపాధ్యాయుల సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డిలోని ఏపీహెచ్‌బీ కాలనీలో గల ఎంపీపీఎస్‌లో విద్యార్థులతో పనులు చేయించారనడంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని పాఠశాల ఆవరణను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి శుభ్రం చేశారన్నారు. ముగ్గురు ఉపాధ్యాయులను అధికారులు అన్యాయంగా సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సస్పెన్షన్ చేసిన ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. పీఆర్‌టీయూఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాణయ్య, ప్రభు, ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్, సాయిలు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమ శేఖర్, రాంచందర్, టీపీయూఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి, అడివప్ప, ఎస్సీ, ఎస్టీ సం ఘం జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య నేతలు ఉన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి.. మృతదేహం లభ్యం

హత్నూర, జనవరి 27 : నాలుగు రోజుల కింద అదృశ్యమైన వ్యక్తిమృతదేహం లభ్యమైన సంఘటన హత్నూర మండలం పల్పనూర్ గ్రామశివారులో సోమవారం చోటుచేసుకుంది. హత్నూర ఎస్సై సుభాశ్ తెలిపిన వివరాలప్రకారం.. కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం మల్లుపల్లి గ్రామానికిచెందిన మాలెనారాయణ(42) మూడేండ్ల కింద ఉపాధినిమిత్తం హత్నూర మండలం రెడ్డిఖానాపూర్ గ్రామంలోని ఎఫ్‌పీవో కార్యాలయంలో సీఈవోగా పనిచేస్తూ అదేగ్రామంలో అద్దెకు ఉంటున్నాడు. ఈనెల 24న ఇంటి నుంచి వెళ్లిన నారాయణ రాత్రి అయినా తిరిగిరాకపోయేసరికి 25న నారాయణ భార్య హత్నూర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా, మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తుచేపట్టారు. ఈక్రమంలో సోమవారం స్థానికుల సమాచారంతో పల్పనూర్ శివారులో రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహాన్ని పరిశీలించగా, నారాయణను దారుణంగా కొట్టిచంపినట్లుగా గుర్తించారు. హత్యకు కారణం మృతుడి భార్య లక్ష్మి అని ఆరోపించడంతోపాటు స్వగ్రామంలో ఓవ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుందని స్థానికులు పోలీసులకు తెలిపారు. దీంతో పోలీసులు మాలెలక్ష్మితో పాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు వెల్లడించారు. సంఘటనా స్థలాన్ని డీఎస్పీ రవీందర్‌రెడ్డి, జిన్నారం సీఐ నదీమొద్దీన్ పరిశీలించారు. పోస్టుమా ర్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. హత్యకు పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని కుటుంబీకులు కోరారు.

## ఉద్యోగులకు 13 శాతం హెచ్‌ఆర్‌ఏను చెల్లించాలి



జహీరాబాద్ ఎస్టీవో కార్యాలయంలో ఏటీవో శ్రీనివాస్‌రెడ్డితో పీఆర్టీయూ నాయకులు

జహీరాబాద్, జనవరి 27 : జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో పనిచేసే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 13 శాతం హెచ్‌ఆర్‌ఏను చెల్లించాలని టీఎస్ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తులసీరామ్‌రాథోడ్ డిమాండ్ చేశారు. టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా సంఘం అధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఎస్టీవో కార్యాలయం లో ఏటీవో శ్రీనివాస్‌రెడ్డిని, ఆర్‌అండ్‌బీ డీఈఈ శ్రీనివాస్‌లను నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. నాయకులు భాగయ్య, అశోక్, శ్రీశైలం, తుకారం, శ్రీనివాస్, శివరాజ్, రాజ్‌కుమార్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

**మంత్రి దామోదర రాజనర్సింహ**



విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

మునిపల్లి, జనవరి 27: మునిపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానాని మం త్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సోమవారం మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని బుసారెడ్డిపల్లి గ్రామ శివారులో గల తెలంగాణ హరిత రెస్టారెంట్ వద్ద పర్యాటక కేంద్రం తీర్చిదిద్దేందుకు కావాల్సిన నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నా రు. మండలంలోని మల్లికార్జునపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను మంత్రి ఆకస్మికంగా సందర్శించడంతో పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నిధులు మంజురు చేస్తానాని వి ద్యార్థులకు మంత్రి భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలోని మక్తక్యాసారం గ్రామంలోని సింగూర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. మక్తక్యాసారం గ్రామ శివారులోని బ్యాక్ వాటర్ నుంచి సింగూర్ ప్రాజెక్ట్ వరకు బొటింగ్ ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులతో మంత్రి చర్చిం చారు.

## రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు



డోవూర్‌లో రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు

మనూరు, జనవరి 27 : గ్రామాల్లో పరిశుధ్యం పనులు మొక్కుబడిగా సాగుతుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ బాధ్యతలు ముగిసినప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేక అధికారల పాలన కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో పలు సమస్యలు ఏర్పడిన ప్రతిసారి ప్రత్యేక అధికారులకు వివరించినా సరైనరీతిలో సమా ధానం ఇస్తలేరని పలువురు ఆరోపిస్తున్నారు. మనూరు మండల పరిధిలోని డోవూర్, రాణాపూర్, మాయికోడ్‌తో పాటు తదితర గ్రామాల్లో మురుగు రోడ్లపై ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మురుగు రోడ్లపై ప్రవహిస్తుండడంతో డోవూర్‌లో పందులు బెడద రోజు రోజుకూ పెరిగి పోతున్నదని, దీంతో వ్యాధు లు వచ్చే ఆస్కారముందని అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. తు మ్నూర్‌లో మిషన్ భాగీరథ పైప్ లైన్ లీకేజీతో మురుగు నీటితో కలుషతమవుతుందని తెలిపిన అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

## ఎక్స్‌ప్రెస్ బస్సులు వద్దు.. పల్లె వెలుగు ముద్దు



సిరిపుర గ్రామంలో ఆందోళ న చేస్తున్న గ్రామస్తులు

హత్నూర, జనవరి 27 : ఎక్స్‌ప్రెస్ బస్సులకు బదులు పల్లెవెలుగు బస్సులు నడుపాలని డిమాండ్ చేస్తూ హత్నూర మండలం సిరిపుర గ్రామస్తులు సోమవారం గ్రామంలోని ప్రధానరోడ్డుపై ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నుంచి జోగిపేట వరకు గతంలో పల్లెవెలుగు బస్సులు నడిపిన ఆర్టీసీ యజమాన్యం కొన్నిరోజులుగా వాటిస్థానంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. వారం రోజుల కింద ఎక్స్‌ప్రెస్ బస్సులస్థానంలో పల్లె వెలుగు బస్సులు నడుపాలని నర్సాపూర్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసినా ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఎక్స్‌ప్రెస్‌స్థానంలో పల్లెవెలుగు బస్సులు నడుపాలని కోరారు.

## పేదలకు అండగా ఉంటా..

**మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

నాగల్‌గిద్ద, జనవరి 27 : పేదలకు కష్టాసుఖల్లో అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మేగ తండాకు చెందిన ప్రేంసింగ్ భార్య అనారోగ్యంతో ఉండడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల కిషన్ నాయక్ తండాకు చెందిన కిషన్ గారి కూమారుడు ప్రేమ్ కూమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు బషీర్, కిషన్, వెంకట్, మహేందర్,లక్ష్మణ్‌నాయక్ ,వసురాం, బీమ్‌సింగ్ ఉన్నారు.

**కల్హేర్‌లో..**

కల్హేర్, జనవరి 27: కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బొగ్గుల హన్మాండ్లు భార్య శకుంతల మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు జనార్దన్, సుధాకర్, నర్సింహారెడ్డి, సంగప్ప, విఠల్, ఎల్లప్ప తదితరులు ఉన్నారు.



కల్హేర్ : మార్డిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

అందోల్, జనవరి 27: ప్రభుత్వం అందజేస్తున్న రైతుభరోసాకు కొత్తగా పాసుపుస్తకాలు వచ్చిన రైతులు, పాసుపుస్తకాలు ఉన్న రైతుభరోసా రానీ రైతులు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని ఏవో శ్రీహరి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైతుభరోసా కోసం రైతులు పట్టాదారుపాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్కు జీరాక్స్ కాపీలను దరఖాస్తు ఫారంతో జత చేసి వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఇంకా ఏమైనా ఇబ్బందులుంటే ఆయా గ్రామాల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

## అలరించిన కుస్తీ పోటీలు

రాయికోడ్, జనవరి 27 : మండల పరిధిలోని కర్చల్‌లో కొనసాగిన హాజరత్ షాదుల్లా హుస్సేన్,హాజరత్ ఇమామ్ హుస్సేన్ జాతర సోమవారం ముగిసింది. జాతరలో చివరి రోజు సోమవారం కుస్తీ పోటీలు నిర్వహించారు.అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి మండల జై గౌడ సంఘ అధ్యక్షుడు బాబాగౌడ్ బహుమతులు అందజేశారు.

## సమైక్యతా శిబిరానికి ‘తారా’ విద్యార్థులు



సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 27 : తారా ప్రభుత్వ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికయ్యారని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్‌ఎస్ రత్నప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొననున్నారు.

**తారా విద్యార్థుల క్షేత్ర పర్యటన**

క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం తారా కళాశాల బిజినెస్ మేనేజ్‌మెంట్, కామర్స్ విభాగాల విద్యార్థులు మేడ్చల్‌లోని మహాలక్ష్మి ప్రొఫైల్స్ కంపెనీని సందర్శించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్‌ఎస్ రత్నప్రసాద్ పేర్కొన్నారు. విద్యతో పాటు ప్రత్యక్ష అనుభవాన్ని కలిగించేందుకు క్షేత్ర పర్యటన ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అధ్యాపకులు డాక్టర్ కరుణ, శ్యాంసుందర్, నందిని, దీపిక పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటన

## రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

గుమ్మడిదల, జనవరి 27 : బతుకుదెరువు కోసం బీహార్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన ఓ కుటుంబంలో తీవ్ర విషాదం మిగిల్చింది.. జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న బాలుడుని స్కూల్ బస్సు ఢీ కొట్టడంతో ఆ బాలుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలోని దోమడుగు గ్రామ శివారులో గల జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది... ఎస్సై మహేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన నిషా కుమారుడు సంతోష్ కుమార్ (7)తో కొంతకాలంగా దోమడుగులో ఉంటున్నారు. సోమవారం సాయంత్రం దోమడుగు గ్రామ శివారులోని జాతీయ రహదారిపై సంతోష్ కుమార్ రోడ్డు దాటుతుండగా, గాగిల్లాపూర్ ఎన్ ఎస్ కే కే బస్సు బాలుడిని ఢీకొట్టింది. దీంతో ఆ బాలుడు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తల్లినిషా ఘటనా స్థలంలోనే సొమ్మసిల్లి పడిపోయింది. ఎస్సై మహేశ్వర్ రెడ్డి తన సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్ అందజేత



మైక్‌సెట్ అందజేస్తున్న విశ్రాంతి ఉద్యోగి నర్సింహారావు దంపతులు

జహీరాబాద్, జనవరి 27 : న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలకు గ్రామ విశ్రాంతి ఉద్యోగుల దంపతులు మైక్‌సెట్ అందజేశారు. సోమవారం స్థానిక గ్రామానికి చెందిన విశ్రాంతి ఉద్యోగి నర్సింహారావు కులకర్ణి దంపతులు రూ. 11వేల విలువగల మైక్‌సెట్‌ను పాఠశాలకు అందజేశారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బసయ్యస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోహీర్ మున్సిపల్ కమిషనర్‌గా ఉమామహేశ్వర్‌రావు

కోహీర్, జనవరి27: కోహీర్ పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా ఉమామహేశ్వర్‌రావును నియమించారు. నేడు కోహీర్ పట్టణంలోని కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని ఎంపీడీవో భారతి సోమవారం వెల్లడించారు. జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు కోహీర్ పట్టణానికి అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. అదనపు కమిషనర్ ఉమామహేశ్వర్‌రావుతో పాటు కోహీర్ పట్ట ణ ప్రత్యేకాధికారిగా మెప్మా ఫైనాన్స్ మేనేజర్ శ్రీపాద రామేశ్వర్, ఏఈ హరీశ్, పట్టణ ప్లా నింగ్ అధికారి నరేశ్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మిని నియమించారు.

## కూలీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



జహీరాబాద్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు

జహీరాబాద్, జనవరి 27: మున్సిపల్ పరిధిలోని ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని జహీరాబాద్ పట్టణ బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపించారు. సోమవారం సాయంత్రం స్థానిక పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని ఉపాధి హామీ కూలీలను పరిగణలోకి తీసుకోకుండా మోసం చేసిందన్నారు. నాయకులు నామరవికిరణ్, యాకూబ్, బండిమోహన్, అబ్దుల్లా, సత్యం ముదిరాజ్, వెంకటేశం గుప్తా, నర్సింహారెడ్డి, చంద్రయ్య ఉన్నారు.

## కేజీబీవీలో నాన్ టీచింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిన్నారం (బొల్లారం) జనవరి 27: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్ టీచింగ్ సిబ్బంది కేటగిరిలో ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌వో కవిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆఫీస్ అటెండర్ పోస్ట్ 1, స్వీపర్లు 2 చొప్పున ఖాళీలు ఉన్నాయని, వీరికి ప్రతినెల రూ.9750 వేతనం ఉంటుందన్నారు. వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

## ఉచితంగా చిరుధాన్యాల పంపిణీ

అక్కన్నపేట, జనవరి 27: లోడీ సాం ఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో మండలంలోని 23 తండాల్లో బబ్బెర, పెసర, శనిగలు, జొన్నలు, నువ్వులు, ఉలువలు రైతులకు సోమవారం ఉచితంగా పంపిణీ చేసినట్లు లోడీ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలశౌరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి, పత్తితో పాటు చిరుధాన్యాల పంటలను పండించాలన్నారు. ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పెంట, వర్మీకంపోస్టు ఎరువు వినియోగించాలన్నారు. లోడీ ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, సిబ్బంది రవీందర్, భిచ్చ, తిరుమల, రమేశ్ పాల్గొన్నారు.




చిరుధాన్యాలను పంపిణీ చేస్తున్న లోడీ సాంఘిక సేవా సంస్థ ప్రతినిధులు

## పరామర్శ..



సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, జనవరి 27 : సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పద్మారావు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారని తెలుసుకొని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పరామర్శించారు. సోమవారం సికింద్రాబాద్‌లో ఆయన నివాసానికి వెళ్లారు. సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలోకి రావాలని ఆయన కోరారు.

## ప్రత్యేకాధికారిగా బాధ్యతలు



మున్సిపల్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అడిషినల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్

గజ్వేల్, జనవరి 27: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ గోల్కొండ నర్సయ్య మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో సన్మానించారు.

## ఆర్థిక సాయం

రాయపోల్, జనవరి 27 : దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియాల్‌లో నిరుపేద కుటుంబానికి సోమవారం ఎస్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహ్మద్ సుల్తానా ఉమర్ బియ్యం, నిత్యవసర సరుకులు, ఆర్థిక సా యం అందజేశారు. ఆపదలో ఎవరైనా ఉం టే ఫౌండేషన్ సహాయ సహకాలు అందిం చేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. సూరంపల్లి ప్రవీణ్, రాయపోల్ శ్రీను, మల్లేశం, బాలమలయ్య, కనుకవ్వ, చంద్రవ్వ, రవి తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలి

అందోల్, జనవరి 27 : అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని వ్యాపారస్తులు 2024-25 సంవత్సరానికి సంబంధించిన వృత్తి, వ్యాపార లైసెన్స్‌లను వెంటనే రెన్యూవల్ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తిరుపతి సూచించారు. సోమవారం తన కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ వ్యాపారుల లైసెన్స్ గడువు ముగుస్తున్నందున వెంటనే రెన్యూవల్ చేసుకోవాలన్నారు. లేదంటే మున్సిపల్ టాస్కుఫోర్సు టీమ్ ఆకస్మిక తనిఖీలు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని తెలిపారు.

## రైతు సంఘం, దేవాలయ కమిటీ అధ్యక్షులకు సన్మానం



రైతు కమిటీ అధ్యక్షులను సన్మానిస్తున్న బీ ఆర్‌ఎస్ నాయకులు

గుమ్మడిదల, జనవరి 27 : మండల కేంద్రం గుమ్మడిదలలో నూతనంగా ఎన్నికైన రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్ రెడ్డిలను బీఆర్‌ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండలాధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో రైతు సంఘం దేవాలయ కమిటీ మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

## మున్సిపాలిటీల్లో మొదలైన ప్రత్యేక పాలన

రామచంద్రాపురం, జనవరి 27 : మున్సిపాలిటీల్లో పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. ఆయా మున్సిపాలిటీలకు నియమించబడిన ప్రత్యేక అధికారులు సోమవారం నుంచి బాధ్యతలు చేపట్టారు. తెల్లాపూర్, బొల్లారం, అమీన్‌పూర్, ఇస్నాపూర్ మున్సిపాలిటీలకు సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ కె.ఫాల్గున్‌కుమార్‌ని ప్రత్యేక అధికారిగా నియమిస్తు ప్రిన్సిపాల్ సెక్రటరి ధానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆయా మున్సిపాలిటీల్లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు.

## బొల్లారం మున్సిపల్ ప్రత్యేక అధికారిగా ఫాల్గున్ కుమార్

జిన్నారం (బొల్లారం) జనవరి 27: బొల్లారం మున్సిపాలిటీలో సోమవారం నుంచి ప్రత్యేక అధికారి పాలన ప్రారంభమైంది. ఈ మేరకు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలకు అనుగుణంగా బొల్లారం ప్రత్యేక అధికారిగా టీయుఎఫ్ఐడీసీ అడ్మిన్ మేనేజర్, అండ్ సీడీఎంఏ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ కే. ఫాల్గున్ కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం ఆయన బొల్లారం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.